TELTEL/2023/88710
తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
www.telanganamuchatlu.in
వరంగల్ సంపుటి : 2 సంచిక : 12 శనివారం 14 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in






## నిబంధనలు లేకుండా

# తక్షణ సాయం నిధులు

- వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించినట్లు వెల్లడి
- తెలంగాణ వరదనష్టపై కేంద్ర బృందంతో చర్చలు
- ఇటీవలి వరద నష్టపై శాశ్వత పరిష్కారానికి వినతి
- సచివాలయంలో కేంద్ర బృందంతో సిఎం రేవంత్ చర్చలు



హైదరాబాద్, సెప్టెంబర్ 13: తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద

మిగతా 2లో

## రాష్ట్రంలో

# శాంతి భద్రతలు ఉన్నాయా

- ప్రభుత్వానికి హరీశ్ రావు సూటి ప్రశ్న



హైదరాబాద్, సెప్టెంబర్ 13: పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని

మిగతా 2లో...

# బ్రోకర్, కోవర్టును



## ఊరు మీదకు వదిలారు

- కౌశిక్‌పై గాంధీ ఫైర్

హైదరాబాద్, (సెప్టెంబర్ 13) : "నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా.. కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు" అంటూ శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూన... జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు. తన మాట్లాడటానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా? అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి అని

మిగతా 2లో...

## స్కూళ్లకు వరుస

# సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 13: తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు.

మిగతా 2లో...

# ఎట్టకేలకు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

- మద్యం కేసులో సుప్రీం బెయిల్ మంజూరు
- సిఎంగా విధుల నిర్వహణపై షరతులు విధింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ఎట్టకేలకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో దిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధిం చిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహార్ జైలు నుంచి బయటకు రానున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం



అభ్యర్థిస్తూ కేజీవ్రాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ. 10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరు చేసింది. కేసు గురించి

2లో




## రాష్ట్రపతి జోక్యం కోరుతూ


# జూనియర్ వైద్యులు లేఖ

కోల్‌కతా, (సెప్టెంబర్ 13) : ఆర్జీ కర్ ఆస్పత్రి ట్రయినీ వైద్యురాలిపై హత్యాచారం విషయంలో న్యాయం కోరుతూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనలతో తలెత్తిన ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనికి తెరదించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జూనియర్ వైద్యులు శుక్రవారంనాడు లేఖ రాశారు. నేర తీవ్రత, దానిని కప్పిపుచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలు, పని ప్రాంతాల్లో భయాలు నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో యావద్దేశం నిష్పాక్షికమైన సత్వర

2లో

## వరద బాధితుల ధన్యవాదాల తీరును

# మా జీవితాల్లో మరిచిపోలేం



విజయవాడ, (సెప్టెంబర్ 13) : వరద ప్రాంతాలలో సర్వీస్ అందించిన అగ్నిమాపక సిబ్బందిని ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఫైర్ డీజీ మాట్లాడుతూ.. బుడమేరు ప్రవాహంలో 32 వార్డులు పది రోజుల పాటు ఉన్నాయన్నారు. ఇంతటి విపత్తు రావడం తమకు తెలిసి ఇదే తొలిసారన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను రిస్క్యూ చేసి బయటకు తీసుకువచ్చామని తెలిపారు. వృద్దులు, పిల్లలు, మహిళలను ఆస్పత్రికి తరలించడంలో అగ్నిమాపక సిబ్బంది బాగా పని చేశారని కొనియాడారు. లక్షా 25వేల మందికి అవసరమైన మందులు, భోజనం అందించామన్నారు. 13వేల మందిని వరదల నుంచి బయటకు తీసుకువచ్చామన్నారు. వరద వెళ్లిన అనంతరం బురదను పూర్తిగా శుభ్రం చేసేలా పని చేశామని తెలిపారు. తమ పని తీరును ముఖ్య మంత్రి చంద్రబాబు కూడా

మిగతా 2లో...

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు




- ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం
- ఎమర్జెన్సీ రోజులను అమలవుతున్నాయన్న కెటిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 13: రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ

2లో

# మసీదులో అక్రమంగా నిర్మించిన రెండు ఫ్లోర్స్ కూల్చివేతకు కోర్టు ఆదేశం



సిమ్లా, (సెప్టెంబర్ 13) : హిమాచల్ ప్రదేశ్‌లోని సంజౌలీ మసీదు వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ కోర్టు శుక్రవారంనాడు కీలక ఆదేశాలు ఇచ్చింది. మసీదులో అక్రమంగా నిర్మిస్తున్న రెండు అంతస్తుల కూల్చివేతకు ఆదేశాలు జారీ చేసింది. 30 రోజుల్లోగా అక్రమ నిర్మాణాలు కూల్చేయాలని మసీదు నిర్వాహకులకు గడువు విధించింది. తీర్పు వెలువరించేంత వరకూ మసీదును సీల్ చేయాలని కమిషనర్ ఇంతకుముందు ఆదేశాలిచ్చారు. మసీదు అక్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా సిమ్లాలోని మండిలో శుక్రవారం నిరసన ప్రదర్శనలకు హిందూ సంస్థలు పిలుపునిచ్చాయి. దీంతో ఉదయం

2లో

# తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 13: తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ -

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
శనివారం 14 -09- 2024



# సంపాదకీయం

## మీ పిల్లలకు 'చందమామ' ఇస్తున్నారా?

ఒక అందమైన కానుకను అందుకున్నాను. రమణీయంగా రూపొందించిన, 'సమయ్ పోస్ట్' నుంచి అందిన బంగీ అది. అందులో 14 పుస్తకాలు ఉన్నాయి. 'లోకపు భాగ్య విధాతలు' అయిన బాలల కోసం గుల్జార్ రాసిన కథల పుస్తకాలు అవి. రమ్యమైన బొమ్మలతో అలెన్ షా ఆ కథలకు వన్నెలద్దాడు. జీవన సౌందర్యాన్ని, మూగ వేదనను అనితర సాధ్యంగా తన పాటలలో వర్ణించే, పలికించే కవి గుల్జార్ మన ప్రశస్త బాల సాహిత్య సృజనకారులలో ఒకరని ఎంతమందికి తెలుసు? బహుశా చాలా మందికి తెలియదు. బాలలకోసం 'సమయ్ పోస్ట్' గతంలో ప్రచురిం చిన పుస్తకాలు కూడా నన్ను సమ్మెుగ్ధం చేశాయి. పెద్ద బొమ్మల పుస్తకాలు, పోస్టర్లు, కవితలు ఉన్న కార్డులు, కథల పుస్తకాలు, చిన్న నవలలతో పాటు ప్లూటో, సైకిల్ అనే బాలల పత్రికలను కూడా ఆ సంస్థ ప్రచురి స్తోంది. న్యూఢిల్లీలో ఈ ఏడాది ఆరంభంలో జరిగిన వరల్డ్ బుక్ ఫెయిర్‌లో అవన్నీ అశేష బాల బాలికలు, వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. మేమూ (నా భార్య, నేను) అబ్బురపడ్డాము. అవును, బాల సాహిత్య వికాసం మమ్ములను ముగ్ధులను చేసింది. అప్పటికీ ఇప్పటికీ ఎంత తేడా!. మా పిల్లల బాల్యంలో హిందీ బాల సాహిత్య పుస్తకాలు, నా చిన్నతనంలో మేము చదివిన (బొమ్మల కంటే కథనాలు అధికంగా, ప్రధానంగా ఉండే) అక్బర్ – బీర్బల్, చాచా చౌదరి, తెనాలి రామ, పంచతంత్ర, వెటల్ లేదా అమర్ చిత్ర కథ లాంటి కామిక్స్ కంటే కొద్దిగా, అతికొద్దిగా మాత్రమే మెరుగ్గా ఉండేవి. అప్పుడప్పుడూ తళతళలాడుతుండే అందమైన సోవియట్ పుస్తకాలు లభించినప్పుడు మేము ఎంతగా ఆనంద భరితులయ్యే వాళ్లమో! సరే, చందమామ, చంపక్, పరాగ్, లాట్ పాట్ లాంటి మేగజైన్లను విధిగా చదువుతుండేవాళ్లం. కమలా భాసిన్ రాసిన 'మలు భలు'ను మా పిల్లలు అమితంగా ఇష్టపడేవారు. రాత్రిపూట పడుకు నే ముందు వారు ఆ కథలను వినడానికి చెవి కోసుకునేవారు. మనోరంజక మైన మహారాష్ట్ర జానపద గాథ ఆధారంగా తూలికా బుక్స్ వారు ప్రచురించిన 'ఇక్కి డొక్కి', కరాడి కథల ఆడియో బుక్స్ వారికి బాగా నచ్చేవి. వివిధ భారతీయ భాషలలోని కథలు కథ బుక్స్ ద్వారా వారిని అలరించేవి. అయినా మేము కొత్త పుస్తకాల కోసం అన్వేషిస్తుండేవాళ్లం.

## స్కూళ్లకు వరుస సెలవులు

అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉ న్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదే రోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా 4 రోజులు సెలవులు ఉండనున్నాయి.

## వరద బాధితుల ధన్యవాదాల తీరును మా జీవితాల్లో మరిచిపోలేం

ప్రత్యేకంగా అభినందించారన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సీఎం సహాయ, సహకారాలు అందించారన్నారు. ప్రణాళిక బద్ధంగా వెళ్లి ప్రతిరోజూ ఎనిమిది వేల ఇళ్లను శుభ్రం చేశామని తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు గండ్లు పూడ్చటంలో ఆయన చేసిన కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. "వరద బాధితులందరూ మా సర్వీస్‌ను చూసి మాకు ధన్యవాదాలు తెలిపిన తీరు మా జీవితాల్లో మరచిపోలేం" అని ఫైర్ డీజీ ప్రతాప్ వెల్లడించారు.

## మసీదులో అక్రమంగా నిర్మించిన రెండు ఫ్లోర్స్ కూల్చివేతకు కోర్టు ఆదేశం

నుంచి తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నారు. పోలీసు బారికేడ్లను తోసుకుంటూ ప్రదర్శకులు ముందుకు దూసుకెళ్లడంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు వాటర్ కెనాన్లు ప్రయోగించారు.

అక్రమ కట్టడాలపై చర్యలకు వెనుకాడం: సీఎం

సిమ్లాలోని ఉద్రిక్తత ఘటనలపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు స్పందించారు. సిమ్లాలో మసీదు అక్రమ నిర్మాణం చుట్టూ ఈ పరిణామాలు చేటుచేసుకున్నట్టు చెప్పారు. అదనంగా నిర్మించిన ఫ్లోర్స్‌ను తమంత తాముగా కూల్చేందుకు అనుమతి ఇవ్వాలని కమిషన్‌ను ముస్లిం వర్గాలు కోరాయని తెలిపారు. అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరిగినా మత ప్రసక్తి లేకుండా వాటిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర సంస్కృతి, శాంతి–సామరస్యాలను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు పాటుపడాలని కోరారు. చట్టానికి లోబడి హిమాచల్ ప్రదేశ్‌లో పనిచేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఈవిషయమై శుక్రవారంనాడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర చర్చ జరిపామని, ఏకగ్రీవంగా ఈ ప్రతిపాదనను ఆమోదించామని చెప్పారు. మండి నిరసనకారులపై వాటర్ కెనాన్లు ఉపయోగించడంపై మీడియా అడిగిన ప్రశ్నకు సీఎం స్పందిస్తూ, నిరసనలు జరిగిన ప్రతిసారి వాటర్ కెనాన్లు ఉపయోగించడం రివాజేనన్నారు. ఇదేమీ మొదటిసారి కాదని చెప్పారు.

## బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారు.. కౌశిక్‌పై గాంధీ ఫైర్

నిలదీవారు. కౌశిక్‌రెడ్డి గతంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారన్నారు. మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారని తెలిపారు. కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని హితవుపలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలించారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు. "కేసీఆర్ అంటే నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించి.. ఆశీర్వదించారు. కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు. నోరు అదుపులోలేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తానని తెలిపారు. తాను నోరు జారింది కూడా వాస్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ వలన బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలను చులకన చేయటం కరెక్టేనా అని కేసీఆర్ చెప్పాలన్నారు. బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారని విమర్శించారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే.. ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడారన్నారు. తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు. "నా ఇంటిపై జెండా ఎగుర వేయటానికి కౌశిన్ ఎవడు? ప్రభుత్వాన్ని డిస్ట్రబ్ చేయటానికే కౌశిక్ రెడ్డి ప్రయత్నాలు. నాపై కౌశిక్ రౌడీయిజం చేయాల్సిన అవసరం ఏంటి? కౌశిక్ గత చరిత్ర హీనం. మహిళా గవర్నర్‌ను అవమానించిన చరిత్ర కౌశిక్ ది. చీర, గాజుల గురించి మాట్లాడి తల్లి, చెల్లి, భార్యను అవమానించాడు. ప్రాంతీయ విభేదాలు తీసుకొచ్చి ఇప్పుడు తప్పించుకుంటున్నాడు. కౌశిక్ మాటలతో ఆంధ్ర వాళ్ళ మనోభావాలు దెబ్బతిన్నాయి. కౌశిక్ రెచ్చగొట్టినందుకే నేను స్పందించాల్సి వచ్చింది.

## ఎట్టకేలకు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా

నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. "శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలనుకుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలి. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ చైర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. మీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు.

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల్ని గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రశ్నిస్తే చాలు ప్రజాప్రతినిధులపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధులు

నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు.. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు – తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

## రాష్ట్రపతి జోక్యం కోరుతూ జూనియర్ వైద్యులు లేఖ

విచారణను కోరుతోందని వైద్యులు తమ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. ప్రజలు సమష్టిగా తమ భావోద్వేగాలను వెల్లడించేందుకు, బాధితురాలికి సంఘీభావం తెలిపేందుకు, న్యాయం కోరుతూ ఆగస్టు 15వ తేదీన నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో సైతం క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వ హించారని వివరించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొందరు అల్లరిమూక ఆర్జీకర్ మెడికల్ కాలేజీలోకి చొరబడి క్యాంపస్‌పై దాడి చేసి ఎమర్జెన్సీ వార్డును ధ్వంసం చేశారని, ఘటన జరిగిన ప్రాంతంలో సాక్ష్యాలు తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందని, ఇంత జరుగుతున్నా పోలీసులు మౌన ప్రేక్షకుల్లా చూస్తుండిపోయారని, గూండాల భయానికి వైద్యులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని పరుగులు పెట్టారని రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. "ఇలాంటి భయానక, నమ్మకం కోల్పోయిన, నిస్సహాయ స్థితిలో జూనియర్ వైద్యులు గత్యంతరం లేని పరిస్థితిలో ఆసుపత్రి ఆవరణలో పనులకు దూరంగా ఉన్నారు. ఇందుకు ప్రతిగా పౌరులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. అభయ క్లినిక్స్ పేరుతో పబ్లిక్ గ్రౌండ్స్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ వైద్యశిబిరాలను డబ్ల్యూబీజేడీఎఫ్ నిర్వహిస్తోంది. ఉచితంగా హెల్త్ కేర్ సేవలను కొనసాగిస్తోంది. న్యాయం–వైద్యం సమ్మెకు వెళ్లకూడదంటూ భారత ప్రధాన న్యాయమూర్తి మాటలను స్ఫూర్తిగా తీసుకుని ఎన్ని అవరోధాలు ఎదురైనా విధి నిర్వహణను వైద్యులు కొనసాగిస్తున్నారు" అని ఆ లేఖలో జూనియర్ వైద్యులు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్–అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక



# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

**తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:** మండలం లోని తిమ్మాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడిమాల సురేష్ కుమార్ తండ్రి కోడిమాల నాగయ్య ఇటీవల మరణించగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష యోధుడికి అంత్యక్రియలు లేవు!

## ప్రకటించిన సీపీఎం!



తెలంగాణ ముచ్చట్లు డెస్క్: సీతారాం ఏచూరి కి అంత్యక్రియలు ఉండవని సీపీఎం ప్రకటించింది. ఆయన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించాలని గతంలో ఆయన కోరినట్లు తెలిపారు. దాంతో ఢిల్లీ ఎయిమ్స్ కు సీతారాం ఏచూరి పార్థివ దేహాన్ని అప్పగించనున్నారు. వైద్య పరిశోధనల కోసం సీతారాం ఏచూరి పార్థివ దేహం అప్పగిస్తున్నట్లు తెలిపారు.

# పల్లకి సేవలో పాల్గొన్న చింతనిప్పు కృష్ణ చైతన్య

## - వివిధ డివిజన్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** నగరంలోని పలు గణేష్ మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక 41వ డివిజన్ లోని చెరువు బజార్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో విఘ్నేశ్వరుడికి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్, యువజన నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. స్థానిక 55వ డివిజన్లో నిర్వహించిన ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం, విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, యువ నేత చింతనిప్పు కృష్ణచైతన్య, 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు యువతలో చైతన్యాన్ని, ఐకమత్యాన్ని నింపుతున్నాయన్నారు. గణేష్ నిమజ్జనం వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో వేడుకలు నిర్వహించాలని కృష్ణ చైతన్య కోరారు.

# అరూరి రవిచందర్ తండ్రిని పరామర్శించిన మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** హన్మకొండ లోని రోహిణి హాస్పటల్ లో చిల్పూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువత ఉపాధ్యక్షులు అరూరి రవి చందర్ తండ్రి అరూరి యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పోందుతుండగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం రోహిణి హాస్పటల్ కు వెళ్లి యాదగిరిని పరామర్శించారు. మీకేమి కాదంటూ ధైర్యంగా ఉండాలని,త్వరలోనే కోలుకుంటారని ఈ సందర్భంగా యాదగిరికి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించమని కొరారు. ఆయన వెంట స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ మారపాక రవి,నియోజకవర్గ కొ ఆర్డినేటర్ పసునూరి మహేందర్ రెడ్డి,నాయకులు తాటికొండ రమేష్ తదితరులు ఉన్నారు.

# భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## -ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి
## -అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
## - అన్నదానం నిర్వహించిన కొర్ర రమేష్ నాయక్ దంపతులు




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా పూజను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొర్ర రమేష్ నాయక్ వారి కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని మరియు జీవించాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని రమేష్ నాయక్ అన్నారు. గణేష్ మండపం వద్ద కొర్ర రమేష్ నాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండలం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి మాదాసు పేందర్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్ధం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

# వరదబాధితులకు పోడూరు మండల విద్యాశాఖ విరాళం

## అభినందించిన జిల్లా విద్యాశాఖాధికారి జి. నాగమణి



**పోడూరు, తెలంగాణ ముచ్చట్లు :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాది కారి శ్రీమతి జి. నాగమణి పిలుపుకు స్పందించి పోడూరు మండలం లోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రు.1,70, 566/- లు సేకరించి పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖాదికారి జి.నాగమణి కి శుక్రవారం మండల విద్యాశాఖాదికార్లు జి. విజయకుమార్, జి.వి. సూర్యనారాయణ లు అంద చేశారు. ఈ సొమ్మును జిల్లా విద్యాశాఖ ద్వారా పశ్చిమ గోదావరి కలెక్టర్ కు అందచేస్తారు. ఇంత అధిక మొత్తంలో విరాళాలు సేకరించిన పోడూరు మండల విద్యాశాఖాధికారులను, విరాళాలను సేకరించి అందజేసిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను, ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్లు కలిసి ఆపద కాలంలో ఉన్న వారిని సహృదయంతో సహాయమందించి ఆదుకోవడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు.



# భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## -ప్రజలందరూ భక్తి భావంతో మెలగాలి
## -అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
## -గుడి చైర్మన్, వైస్ చైర్మన్ పదిమల వెంకట నరసయ్య, గడ్డం రామారావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండలం నాగలిగుండా గ్రామంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలను అందిస్తున్న సందర్భంగా శుక్రవారం నాడు నాగిలి గుండా గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో పీటల మీద కూర్చున్న దంపతులు ఆలయ చైర్మన్ పదిమల వెంకట్ నరసయ్య రమాదేవి కుటుంబ సమేతంగా గణనాథుడికి పూజలో పాల్గొని ఉరువడా అంత గ్రామంలో ప్రజలకు ఏ అడ్డంకులు ఏ వ్యాధులు ప్రబలకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వెడుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కుల మత బేధం లేకుండా ప్రజలందరూ కలిసి మెలసి ఉండాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు ఉండాలని మరియు జీవించాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని వైస్ చైర్మన్ గడ్డం రామారావు అన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుల మతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవాటవుతుందని గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్ధం క్షేమం కోసం పూజలు అన్నదనాల్లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీ గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు, పాలకవర్గ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్త మహాశయులు, అర్చకులు, అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పాపాలు రైతుల పాలిట శాపాలు కారదు

**భీమవరం, తెలంగాణ ముచ్చట్లు :** శుక్రవారం భారతీయ జనతా కిసాన్ మోర్చా పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి కి రైతుల రుణాలు నాలుగు వాయిదాల లో రీ-షెడ్యూల్ చేసి, ఇన్పుట్ సబ్సిడీ క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తోట గంగ రాజు మాట్లాడుతూ ఒక పక్క పంట, మురుగు కాలువలు త్రవ్వని కారణంగా, మరోపక్క గుర్రపు డేక్క, కిక్కుసు, తూడు తొలగించిన కారణంగా వర్షాలకు పంట మునిగి తీవ్ర నష్టం జరిగింది. మరోపక్క వరి నాట్లు కూడా వేయకుండా మునకల కు భయపడి రైతు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి కూడా మన జిల్లాలో ఉందని గత ప్రభుత్వ పాపాలు రైతుల పాలిట శాపాలు కారదు అన్నారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి మాట్లాడుతూ జిల్లాలో కొన్నిచోట్ల రెండుసార్లు వరి నాట్లువేసి నప్పటికీ ఈ వర్షాలు, వరదలు కారణంగా పంట మునిగి రైతులు పూర్తి స్థాయిలో నష్టపోయి, రైతాంగం సంక్షోభంలో ఉందన్నారు. కాబట్టి రైతుని ఆదుకొనే క్రమంలో రైతుల యొక్క రుణాలను నాలుగు వాయిదాల లో రీ-షెడ్యూల్ చేసి, నష్టపోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీలు మంజూరు చేయడంతో పాటు ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ కూడా వారికి అందేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొల్లి వెంకటరావు, బోడా కనక రాజు, కొత్తపల్లి రామ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి నాగ రాజు, గండి దుర్గ మహేష్, సోమరాజు , సూరెడ్డి,రామ కృష్ణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిస్పందన సేవ ఎడ్యుకేషన్ సొసైటీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** చర్ల లో జరిగిన ప్రతిస్పందన సేవా ఎడ్యుకేషన్ సొసైటీ కమిటీ వారి సమావేశం, తీర్మానించిన విషయాలు, 2007వ సంవత్సరంలో స్థాపించి సుమారు 803 మంది విద్యార్థుల చదువుల నిమిత్తం సుమారు 3000000 ముప్పై లక్షల రూపాయలు, పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేయడం జరిగింది, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ఉన్నత చదువులు, వృత్తివిద్యా కోర్సులు,ఎంబిబిఎస్ చదువుకునే చర్ల మండలం లోని పేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు, దీనికి అర్హులైన పేద విద్యార్థిని విద్యార్థులు ఈ నెల సెప్టెంబర్ 30 వ తారీకు లోపు నీలి ప్రసాద్ షాపు వద్ద దరఖాస్తు చేసుకొనగలరు, షాజహాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో కమిటీ సభ్యులు శేశెట్టి సాంబయ్య , జవ్వాది రవి, యడారి భూపతి , చింతా నాగు బాబు , పున్నం రామకృష్ణ, దొడ్డి తాతారావు, శ్రీరాముల సాంబమూర్తి, చిట్టిబోతుల వేణు,బత్తుల శ్రీను, నీలి ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ముసుగులో నియంత పాలన చేస్తున్న రేవంత్ సర్కార్



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 13 :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి రంగారెడ్డి జిల్లా కేశంపేట పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన పోలీసులు. ఈ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు.. మీరెంత అణిచివేయాలని చూసినా ఉప్పెనలా లేస్తాం.. మీ దుర్మార్గాలను, మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం. ఈరోజు హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకున్న కొత్తపల్లి పోలీసులు అరెస్టు చేసిన వారిలో నాతోపాటు కార్పోరేటర్లు జంగిల్ సాగర్ కృష్ణ గౌడ్ ఎద్దులరాజశేఖర్ సయ్యద్ చాంద్ పాషా ఫిరోజ్ ఎల్లయ్య అజయ్ కనకయ్య శ్రీనివాస్ బుజ్జన్న అనిల్ కొత్తపెల్లి మండల టిఆర్ఎస్ నాయకులు అరెస్టు చేయడం జరిగింది.

# గురుకుల కళాశాలలో హెల్త్ క్యాంప్



**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 13 :** మండపేట మండలం అంకంపాలెం గురుకుల కళాశాల ఆశ్రమ పాఠశాల లో దమ్మపేట మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శామిలి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించగా దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష అభ్యర్థి కాక రమేష్ మరియు అంకంపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడే వెంకట్రావు మాజీ సర్పంచ్ మోకళ్ళ గురుమూర్తి కుంద్రు శ్రావణ్ సోయం చరణ్ పాల్గొని గిరిజన ప్రాంత బిడ్డల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థుల ఆరోగ్య పట్ల శుద్ధి తీసుకొని సీజనల్ వ్యాధుల వల్ల సిక్ అయిన విద్యార్థులకు వైద్యం సత్వరమే అందిస్తూ ఆరోగ్య విషయంలో పరిశుభ్రత విషయంలో మంచి వైద్యం అందిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుల పట్ల దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించడానికి ఆస్కారం ఉంటుందని ఆఫీసర్ కి అద్యపాక బృందం కు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అద్యపాక బృంధం పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ ఖబర్దార్..

## -కౌశిక్ నీకు బడితే పూజ చేయడం ఖాయం..



**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** బతకడానికి వచ్చినవ్ నీవేంది అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కించపరిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ నీ రౌడీయిజం నీ దగ్గర పెట్టుకోవాలని.. ఖబర్దార్.. ఎవరిని పడితే వారిపై పిచ్చి కూతలు కూస్తే నీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని వార్నింగ్ ఇచ్చారు. గురువారం కరీంనగర్లో వెలిచాల రాజేందర్ రావు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అరికెపుడి గాంధీపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి అరికెపూడి గాంధీకి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకపోతే, బీఆర్ఎస్ పార్టీ నుంచి పాడిని సస్పెండ్ చేయాలని సూచించారు. చిల్లర మల్లరగా వ్యవహరిస్తున్న పాడి కౌశిక్ ను పార్టీలో ఉంచుకుంటే మరింత నష్టపోవడం ఖాయమని హితవు పలికారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కాలంలో హైదరాబాద్ కు బతకడానికి వచ్చిన వాళ్ళందరూ మన వాళ్లేనని చెప్పిన విషయం మర్చిపోయారా.. కౌశిక్ అని ప్రశ్నించారు. వారి కాళ్లకు ముల్లు గుచ్చుకుంటే పంటితో తీస్తానని కెసిఆర్ మాట్లాడిన విషయం మర్చిపోయారా.. కౌశిక్ అని మండిపడ్డారు. అరికెపూడి గాంధీని బతకడానికి వచ్చినవని నీవే స్వతహాగా వాక్యాలు చేశావా.. లేకుంటే కెసిఆర్ వెనక ఉండి నిన్ను మాట్లాడించారా.. ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బతకడానికి వచ్చిన వారు ఓట్లు వేస్తేనే హైదరాబాదులో బిఆర్ఎస్ కు సీట్లు వచ్చాయని, అలాంటప్పుడు కించపరిచినట్లు మాట్లాడితే ఇది ఎంత వరకు కరెక్ట్ అని పేర్కొన్నారు. వారు ఓట్లు వెయ్యకపోతే మీ పార్టీకి గుండు సున్న మాత్రమే మిగిలేదని, దగుల్బాజీ మాటలు మాట్లాడడం బంద్ చేయాలని లేకపోతే అంతు చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. బతకడానికి వచ్చిన వారిని అన్ని పదవుల్లో భాగస్వాములు చేస్తామని నాడు కెసిఆర్ చెప్పిన మాట వాస్తవం కాదా.. ప్రశ్నించారు. కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలకు చీరెలు, గాజులు పంపిస్తున్నానని ఫోటోలకు ఫోజులు ఇచ్చిన పాడి కౌశిక్ రెడ్డి మహిళా మణులంటే అంత చులకన భావం ఎందుకని మండిపడ్డారు. సమాజంలో మహిళలకు ఉన్నతమైన గౌరవం ఉందని, అలాంటి వారిని కించపరచడం నీచ సంస్కృతి కాదా.. కౌశిక్ అని ప్రశ్నించారు. మహిళలను కించపరిచిన మీకు వారు బడితే పూజ చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని జాగ్రత్తగా ఉండాలని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. నీ రాజకీయమంతా వివాదాస్పదమేనని, ఎవరిని లెక్క చేయకుండా ఇష్ట రాజ్యాంగా మాట్లాడడం, ప్రవర్తించడం నీకు నిత్యం అలవాటైందని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రజలను బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర నీది కాదా అని మండిపడ్డారు. నాకు ఓటు వెయ్యకపోతే మా కుటుంబమంతా కలిసి ఆత్మహత్య చేసుకుంటామని చెప్పి ఎన్నికల్లో సానుభూతి పొందిననీచునువి నీవుకాదా..అని మండిపడ్డారు.హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలే నిన్ను చీదరించు కుంటున్నారని అసలు విషయం వారికి బోధపడిందని పేర్కొన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు నడిపిస్తున్న రాజకీయ పావులో బలి కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. ఇకనైనా చిల్లర మల్లరగా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై మాట్లాడడం బంద్ చేయాలని హెచ్చరించారు. పాడి కౌశిక్ నీ వైఖరి మార్చుకోకపోతే మాత్రం నీ అంతు చూడడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు వార్నింగ్ ఇచ్చారు.

# వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది

## - మలిదశ పోరాటానికి గోదావరి వరద బాధితులు సిద్ధం కావాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 13 :** గోదావరి వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని ఈనెల 20వ తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయండి, రెవెన్యూ వారు గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి వరద బాధితులు కుటుంబాలను గుర్తించాలి. గతంలో రెవెన్యూ వారు వరద బాధితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. మండలంలో రెవెన్యూ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెవిన్యూ వారు సర్వే చేసి బహిర్గత పరచాలి. వరద బాధితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత నాడు పోరాటంలో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్ పార్టీ కుడా బాధ్యత తీసుకోవాలి. గోదావరి వరద బాధితుల పోరాటానికి రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు అండగా నిలవాలి,సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ, గోదావరి వరద బాధితుల పోరాట సంఘం చర్ల మండల కేంద్రంలో ఉ న్న డివికె భవన్లో వరద బాధితుల పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్, చేన్నం మోహన్ పూజారి సామ్రాజ్యం ప్రశాంత్ గౌర్ల నాగమణి పురిటి సుశీల, కుమారి, దేవి, మంగ, రాణి ,సరోజినీ ,సూరమ్మ రవి,పున్నారావు గూడపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్భంధాలు..అరెస్టులపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ఆగ్రహం

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 13:** ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై నాయకులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బీఅర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారుబీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకుదాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్భందాలు అరెస్టులు ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని అన్నారు.



# కౌశిక్ రెడ్డి పై దాడి నీ కండించిన.... అంబర్పేట్ కార్పొరేటర్ విజయకుమార్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై శేరింగంపల్లి ఎమ్మెల్యే అర్ కే పూడి గాంధి వారి అనుచరులు లతో కలిసి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేయడం అమానుషమని అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ దాడి నీ తీవ్రంగా కండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ఇది నిదర్శనం అని అయన తెలిపారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను కాంగ్రెస్ అవలంబిస్తుదన్నారు. ప్రభుత్వ అణచివేత ధోరణి పట్ల అయన నిరసన వ్యక్తం చేసారు. ముందస్తు చర్యల్లో భాగంగా అంబర్పేట్ కోర్పరేటర్ విజయ్ కుమార్ ను స్థానిక పోలీసు లూ హౌస్ అరెస్ట్ చేసారు.

# వినియోగదారులకు ఉత్తమ సేవలందించడమే "సెస్" ప్రధాన లక్ష్యం

## - రైతుల సౌకర్యార్థం 100 కె.వి.ఏ. ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

## - బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్



**ఉమ్మడి కరీంనగర్, సెప్టెంబర్ 13:** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోనికొత్తపేట గ్రామంలో ఎస్.ఎస్.-4వ ట్రాన్స్ఫార్మర్ అధిక లోడ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బోయినిపల్లి సెస్ డైరెక్టర్,మండల సెస్ ఏ.ఈ. దృష్టికి వచ్చిన నేపథ్యంలో తక్షణమే స్పందించిన డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ అదనంగా 100 కె.వి.ఏ. గల ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసి 27 మంది రైతులకు 75 హెచ్.పి.(అశ్వసామర్థ్యం)గల మోటార్లతో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించాలనే సదుద్దేశంతో శుక్రవారం100 కెవిఏ నూతన ట్రాన్స్ఫార్మర్ ను సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సెస్ వినియోగదారులకు,రైతాంగానికి నాణ్యమైన విద్యుత్ ను అందిస్తూ ఉత్తమ సేవలందించడమే సెస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి సెస్ ఏ.ఈ.ప్రశాంత్, సెస్ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామంలో వినాయక మహెూత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జడ్పిటిసి తెల్లం సీతమ్మ, సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు రాము, సతీష్ , వినోద్ కుమార్, నాగేంద్ర, నరేష్, హరిబాబు , మెహన్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి



**కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 13:** రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా వస్తున్నారని వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేయవలసి రావడం తో మొట్టమొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని విద్యార్థుల ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లి తండ్రులు ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు రాసిన పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేస్తూ పోస్ట్ బాక్స్ ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మూడు కోసుల దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్ళడానికి మూడు గంటల సమయం పట్టడం బాధాకరమని భారత, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఏ దేశం లో కూడా పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి బడి కి చేరడానికి మూడు గంటలు ప్రయాణించడం లేదని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇడుములను ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం దళిత బహుజనులైతే అందులో 80% బాలికలని బడుగు బలహీన వర్గాల విద్యను, బాలికా విద్యను ప్రోత్సహించవలసిన ప్రభుత్వం బడికి వెళ్ళే విద్యార్థులకు బస్ కేటాయించకుండా వారి విద్యకు మోకాలడ్డటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ తీరు వలన అనేక మంది విద్యార్థిని విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్నారని అదనపు బస్ కేటాయించి రుక్మాపూర్ మోడల్ స్కూల్ ను నిజమైన ఆదర్శ పాఠశాలగా నిలపాలని ముఖ్యమంత్రి కి, రవాణా మంత్రికి, జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్ జేరిపోతుల లక్ష్మి, సందనవేణి కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసిగంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్ ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్, మామిడి కనకయ్య దుర్మట్ల గంగరాజు, గుండె వెంకటేష్ , బొగ్గట్ల ముని తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న విజయ్ కుమార్ ను సత్కరించిన బిఆర్ఎస్ నేతలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా నాలుగో తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఎర్రగుంట హై స్కూల్ కు బదిలీపై వెళ్తున్న కుసుమరాజు విజయ్ కుమార్ ను శుక్రవారం చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో పూల బొకే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుదీర్ఘకాలం పనిచేసిన విజయ్ కుమార్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల మన్ననలను అందుకోవటం జరిగిందన్నారు. ఒకానొక సమయంలో తల్లిదండ్రులు కూడా స్కూల్లో విజయ్ ఉన్నాడు. ఏ సమాచారమైన మాకు తెలుస్తుంది అన్న ధీమాతో ఉండేవారని అలాంటి ఉద్యోగి బదిలీలపై వెళ్ళటం ఒకందుకు బాధ కలిగించిన ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నతాధికారుల మన్నలను పొంది ఉన్నత శిఖరాల ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మండల నాయకులు భూపతి రమేష్, మల్లెం వెంకటేశ్వర్లు, బాబురావు, చోటు, షబ్బీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాజిద్ పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలి

## - వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్
## - బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : పృథ్వీధర్ గౌడ్
## - గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన

**ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** రాజన్న సిరిసిల్ల జిల్లా ,బోయినిపల్లి మండల కేంద్రంలోని చిన్నారి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పృథ్వీధర్ గౌడ్ అధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా 9వ రోజైన నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా, సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని,డిజె సౌండ్స్ వాడొద్దని,రెండు చిన్న బాక్సులు మాత్రమే పెట్టుకొని నిర్ణీత సమయంలో నిమజ్జనం అయ్యే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని,పిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకువెళ్ళొద్దని,పలు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో



మండలంలోని అన్ని గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

## - ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 13 :** షీ టీమ్స్ ఏ హెచ్ టీ యు కార్యాలయాల్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మారిన జిల్లా షీ టీమ్స్ మరియు ఏ హెచ్ టీ యు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగాలు మహిళలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని




వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్, ఏ హెచ్ టీ యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించాలని తెలియజేసారు.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు. ఏ హెచ్ టీ యు (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ) మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏ హెచ్ టీ యు పని చేస్తుందని తెలిపారు.ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏహెచ్ టీ యు, షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు.ఈ సంవత్సర కాలంలో షీ టీం, ఏహెచ్ టీ యు బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు(రెడ్ హ్యాండెడ్ ),92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్ మరియు 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్,రవి,లాల్ బాబు,కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేదారేశ్వర టీమ్ ముప్పుగడ్డ వారి అధ్వర్యంలో అన్నదాన సేవలు

## - అన్నదాతలు : తోట అగయ్య-లక్ష్మీ అండ్ సన్స్
## - శ్రీ కేదారేశ్వర టీమ్ సభ్యులు



**ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్13 :** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణం,ఉప్పుగడ్డ శ్రీ కేదారేశ్వర టీమ్ అధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేశుని మండపంలో కొలువు దీరిన విఘ్నేశ్వర స్వామివారి సన్నిధానంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాన సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్,మున్సిపల్ కో-అప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్,వార్డు ప్రముఖులు నెరెళ్ల శ్రీధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆదిదేవుడు విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేకపూజలు, పండ్లు,పూలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కేదారేశ్వర టీమ్ సభ్యులు మాట్లాడుతూ అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు హాజరై ప్రత్యేకపూజలు,అన్నదాన సేవా కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులందరూ గణపయ్య కృపకు పాత్రులు అవుతారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, యూత్ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

**జన సంఘర్షణ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 13 :** కరీంనగర్ జిల్లాలో అసలు ఎం జరుగుతుంది ఎన్ని సార్లు చెప్పిన కూడా స్కూల్స్ యాజమాన్యాలు తీరు మారడం లేదు ఎన్ని ఎంక్వైరీ లు చేస్తున్న కూడా వాళ్ళ పద్ధతి మార్చుకోవడం లేదు కొన్ని ప్రైవేట్ పాఠశాలలో రెండవ శనివారం లేదు ఎం లేదు స్కూల్స్ ఓపెన్ చేసి ఉంటున్నాయి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో నడుచుకోవడం లేదు అసలు అధికారులు ఉన్నారా లేరా కరీంనగర్ జిల్లాలో విద్యా శాఖ అధికారులు ఎం చేస్తున్నారు వాళ్లకు తెలియకుండా జరుతుంద అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు అట స్థలం లేదు ఫైర్ సేఫ్టీ లేదు టాయిలెట్స్ కూడా అందుబాటులో అమ్మాయిలకు అబ్బాయిలకు వేరు వేరుగా లేవు. కాబట్టి వాటి గురించి కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు వాటిమీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :** డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయము 2024-2025 విద్య సంవత్స రానికి గానూ ఓపెన్ డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు దరఖాస్తు చేసుకోవడానికి సెప్టెంబర్ 31-09-2024. వరకు వుంది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా,, వర్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు ఇంటర్మీడియట్ ఐటిఐ విద్యార్థులు డిప్లొమ విద్యార్థులు టీ స్ వన్ టైం ద్వారా రిజిస్ట్రేషన్ చేపించి రశీదు పొందగలరని తెలియజేసారు ఏదైనా సమాచారమ్ కోసం ఫోన్ నంబర్ 7382928755. సంప్రదించగలరు .

# నిరుద్యోగ యువతఉపాధి కై తొలి అడుగులు ఆశీర్వదించండి

## టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి





దర్శి, తెలంగాణ ముచ్చట్లు : గణనాథుని ఉత్సవాల సందర్భంగా నాయుడు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పుచ్చల మెట్టలో శుక్రవారం ఏర్పాటుచేసిన గణేశుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్ లు పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య గారు, 10 వర్డు కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు గారు, పుచ్చలమెట్ట నాయుడు యూత్ తో పాటు తెలుగుదేశం ,జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గారికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ... వైసిపి రాజకీయ కుట్రల నుండి రాష్ట్రాన్ని కాపాడాలని మనసారా దేవుని కోరుకుంటున్నానన్నారు. వంద రోజులు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని, బెజవాడ తుఫాను వంటి విపత్తులో ప్రజా నాయకుడిగా మరోసారి మన ప్రియతమ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు 10 రోజులు కలెక్టరేట్ లో ఉండి సాధారణ స్థితికి తీసుకు రాగలిగిన మహా నాయకుడు అని కొనియాడారు. పాలనంటే కార్యాలయాలలో ఉండడం కాదని, ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు తీర్చడమే నిజమైన నాయకుని లక్షణం అని నిరూపించిన నేత మన చంద్రబాబు నాయుడు గారన్నారు. అదేవిధంగా మన ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి యువతకు స్ఫూర్తి ప్రదాత లోకేష్ బాబు గారి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా పరుగులు తీస్తుందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి పట్టణంలో తుఫాను బాధితులను ఆదుకునేందుకు మన కూటమి నేతలతో పాటు వ్యాపార వర్గాలు ముందుకు వచ్చి 37 లక్షల రూపాయలు విరాళంగా అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. మన ప్రభుత్వం పై నమ్మకంతో ప్రజలు దాతృత్వం ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మీ స్ఫూర్తితో తాను కూడా వ్యక్తిగతంగా 10 లక్షల రూపాయలు మన ముఖ్యమంత్రి గారికి అందజేయడం జరిగిందని, ఈ సందర్భంగా తెలిపారు. ఇదే స్ఫూర్తితో దర్శి అభివృద్ధికి అందరూ సహకరించి ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీ దర్శి ప్రాంతంలో నిరుద్యోగసమస్యకు తొలి అడుగు పడబోతుందని, నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, అధికార యంత్రాంగాన్ని మన కూటమి నేతలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి కోసం ప్రజా సహకారాన్ని కోరుతున్నానని మరొక్కసారి డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో పటిష్టమైన రోడ్డు భద్రత చర్యలు చేపట్టి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులలో రోడ్డు ప్రమాదాలకు అవకాశం గల బ్లాక్ స్పాట్స్ గుర్తించి, సంబంధిత శాఖల సంయుక్త తనిఖీలు నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులలో సూచిక బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో కృష్ణ, బుడమేరు వరదలకు ముంపున గురైన ప్రాంతాల్లో పాడైన ద్విచక్ర వాహనాలు బాగు చేయించడం, డీలర్లతో మాట్లాడి స్పేర్ పార్ట్లు అందించేలా చూడాలని, బాధితులకు సహకారం అందించాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ వినియోగం పై క్యాంపెయిన్ నిర్వహించి, హెల్మెట్ లేని వాహనదారులతో అక్కడికక్కడే హెల్మెట్ కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి ఎస్ వి డి ప్రసాద్ , ఎన్ హెచ్ ఏ ఐ పిడి శ్రీధర్ రెడ్డి, మోర్త్ అధికారి సుధీర్ ,జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, ఎంవిఐ ఎండి ఎల్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్కు ఆర్థిక సహకారం

## - ఎస్ఎంసి కాంట్రాక్టర్స్ బృందం సహకారం

శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా అందజేత బోన్ మారో వ్యాధితో బాధపడుతున్న ఆమదాలవలస మండలానికి చెందిన కుద్దిరాం గ్రామ వాస్తవ్యులు అల్లు హరి కుమార్తె అల్లు భవాని డిస్కెరాటోసిస్ సిండ్రోమ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నందున వైద్యుల సూచన మేరకు బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్ చేయవలసి ఉన్నదని తెలియజేశారు. వీటికి సుమారు 20 లక్షల వరకు ఖర్చు అవుతున్నందున కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నందున శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్స్ వారి స్నేహితులు సంయుక్తంగా 75,500 రూపాయలను సేకరించి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా పాప



తల్లిదండ్రులకు అందజేశారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంటనే స్పందించి వైద్యానికి అవసరమైన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతం చేయండి

## క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : ఈనెల 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొనిహో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం, పిజిఆర్ఎస్, డివార్మింగ్ డే తదితర అజెండా అంశాలపై ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 1 తేదీ వరకు 15 రోజులపాటు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల ఉద్యోగస్తులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారము స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులచే దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, పర్యాటక ప్రదేశాలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుద్ధ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా 74 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆరోగ్య భీమా కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో డయేరియా కేసులు నమోదు కాకుండా ఎప్పటికప్పుడు ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు శుభ్రపరచడంతో పాటు క్లోరినేట్ చేసిన సురక్షిత మంచినీటినే సరఫరా చేయాలని సంబందిత అధికారులను సూచించారు. ఇ- క్లీనింగ్ లో భాగంగా మొబైల్ డేటా తో పాటు చెడిపోయిన సెల్ ఫోన్స్ ,టీవీలు, ల్యాప్టాప్ లు, కంప్యూటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటిని ఈ వేస్ట్ కింద క్లియర్ చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు సానిటేషన్ పరికరాలు, వస్తువులతో పాటు గ్లౌజులు, మాస్క్ లు తదితర సురక్షిత వస్తువులను గ్రామ పంచాయితీలలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కొనుగోలు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ నందు స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రతిరోజు పిజిఆర్ఎస్ లాగిన్ అయి ఉన్న సమస్యలను పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులతో మాట్లాడకుండా అతనికి తెలియకుండా సమస్యను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలను ఆడిట్ చేసేందుకు కలెక్టరేట్ నందు ప్రత్యేకంగా ఆడిటింగ్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. అర్జీలకు సరైన సమాధానం ఇవ్వని అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా రీఓపెన్ కాకుండా అర్జీదారులతో మాట్లాడి వారికి సరైన సమాధానాలు తెలియజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా 1- 18 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను మింగించాలన్నారు. ఈ నెల 17న మిస్సయిన వాళ్లకు ప్రతికంగా ఈనెల 25వ తేదీన ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత పిల్లలకు టాబ్లెట్లు ఇచ్చి సంబంధిత మెడికల్ బృందాలు అక్కడే ఉండి పిల్లలను పరిశీలించాలన్నారు. జిల్లాలో లక్ష కుటుంబాలకు వంద రోజుల పని దినాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గృహ నిర్మాణాల పురోగతికి సంబంధించి హౌసింగ్ మ్యాన్డేట్స్ కల్పిస్తే వేతన రేట్ పెరిగి జిల్లాకు అదనపు మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అన్ని పారామీటర్లలో జీరో శాతం ప్రగతి కనబడుతుందని రాష్ట్రంలో నంద్యాల జిల్లా దిగువ స్థానంలో ఉందన్నారు. చివరి క్వార్టర్లో అంగన్వాడీలు, ఆరోగ్య కర్తల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే నాలుగు మాతృ మరణాలు సంభవించాయన్నారు. పెండింగ్ లో ఉన్న 60 వేల ఎకరాల ఈ పంట, రెండు లక్షల రైతుల ఈ కేవైసీ పూర్తి చేసేందుకు ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు, తాసిల్దారులు, వీఆర్వోలు, ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మంజులవాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ బుడమేరును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. సృజన



విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు :ఆక్రమణలను గుర్తించేందుకు తొలిదశలో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం సర్వే, భూ రికార్డులు, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సృజన భేటీ అయ్యారు. భవిష్యత్ లో బుడమేరు వరద ముంపునకు గురికాకుండా ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరును చేపట్టిందని ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించాలని ఆదేశించిందన్నారు. బుడమేరు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుందన్నారు. సర్వే, ల్యాండ్ రికార్డ్స్ పై ఇరిగేషన్, వీఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. సర్వే నంబర్లతో సహా ఆక్రమణలపై పూర్తి నివేదికను సత్వరం సమర్పించాలన్నారు. ఇటీవల బుడమేరు పరీవాహక ప్రాంతంలో కురిసిన కుంభవృష్టితో ఊహించని విధంగా పెద్ద ఎత్తున దాదాపు 40వేల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. పంట పొలాలు మునిగిపోయాయని, విజయవాడ నగరంలో రెండు లక్షలకు పైగా కుటుంబాలు తీవ్రనష్టాన్ని చవిచూశాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు పది రోజులకు పైగా కలెక్టరేట్లోనే ఉండి.. బుడమేరు గండ్లను పూడ్చడం, బాధితులను పరామర్శించి, పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు.



## సాహితీ రచననందన వనంలో పారిజాతం ఆచార్య ఆత్రేయ

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : సాహితీ రచననందన వనంలో పారిజాతం ఆచార్య ఆత్రేయ అని, మనసు పరిమళించే కవిత్వం ఆచార్య ఆత్రేయదని కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి నాయకులు మల్లుల సీతారామప్రసాద్, ఎస్ కే చాన్ భాషా అన్నారు. మనసు కవి ఆచార్య ఆత్రేయ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక, కళ సంస్థల అధ్వర్యంలో వెంకట్రమ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య భారతి నాటక పరిషత్ నాయకులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ కొన్ని వేల పాటలు రచించిన మనసు కవి ఆచార్య ఆత్రేయ సినీరంగంలో ఆణిముత్యమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆచార్య ఆత్రేయ భీమవరం పలు మార్లు వచ్చారని, అనేక సాహిత్య సంస్థలలో ఆయన్ను సత్కరించారని అన్నారు. కార్యక్రమంలో మెంటే పూర్ణచంద్రరావు, కొండ్రు శ్రీనివాస్, పులపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి 10 గ్రాముల బంగారం విరాళం



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి నరసరావు పేటకు చెందిన కె. జగన్మోహన్ రెడ్డి 8 గ్రాముల బంగారం, డి. విశ్వేశ్వరావు 2 గ్రాముల బంగారం అమ్మవారికి విరాళంగా అందచేసినారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం, ప్రసాదాలు అందచేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలోని కర్మాగారాల్లో కట్టుదిట్టమైన ప్రమాద రహిత భద్రత చర్యలను తీసుకోవాలని సంబంధిత యాజమాన్యాలను ఆదేశించిన జిల్లా కలెక్టర్

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన కర్మాగారాల్లో తీసుకోవాల్సిన ప్రమాద రహిత భద్రత చర్యలపై సంబంధిత అధికారులు, పరిశ్రమల యజమానులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 53 పరిశ్రమలలో రెండు పరిశ్రమలు “ఏ” కేటగిరి కింద, 51 పరిశ్రమలు “బి” కేటగిరి కింద నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఆరు కెమికల్ పరిశ్రమలు అత్యంత ప్రమాదంగా గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్, తణుకు ది ఆంధ్ర షుగర్స్, ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రు గ్రామంలోని వాన్ బర్రి లిమిటెడ్, తణుకు మండలంలోని పైడిపర్రు ప్లట్స్ టెక్ ల్యాబ్స్ లిమిటెడ్, కాళ్ల మండలం జక్కారం గ్రామంలోని మల్లిఖార్జున్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, తణుకు ఆంధ్ర షుగర్ లిమిటెడ్ లోని యాస్ప్రిన్ ప్లాంట్ ఉన్నాయన్నారు. అత్యంత ప్రమాదకర పరిశ్రమలతో పాటు, మిగతా పరిశ్రమంలో కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తనిఖీ చేసి లోటుపాట్లను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు భద్రతా ప్రోటోకాల్‌లను తప్పక అనుసరించాలని ఆదేశించారు. కార్మికులకు భద్రతపై సూచనలను ఇస్తూ అవగాహన కల్పించాలన్నారు. అలాగే అగ్నిమాపక శాఖ అధికారులు పరిశ్రమంలో మాక్ డ్రిల్ ను నిర్వహించి కార్మికులకు క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలోని కర్మాగారాల్లో ఇటీవలి కాలంలో అనేక పెద్ద ప్రమాదాలు సంభవించాయన్నారు, దీని ఫలితంగా గణనీయమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లి పరిశ్రమలదారులు, సాధారణ ప్రజలలో తీవ్ర ఆందోళనలను రేకెత్తించిందన్నారు. ఇటు వంటి సంఘటనలను చాలా సీరియస్‌గా తీసుకునీ జిల్లాలో అన్ని ఏపిఐ తయారీ, కొన్ని ఇతర రసాయన, పెట్రోలియం, పెట్రోకెమికల్ కర్మాగారాలలో తక్షణ తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీలు తప్పనిసరిగా చెక్‌లిస్ట్‌ల ప్రకారం మరియు గతంలో తెలియజేసిన మార్గదర్శకాలను కవర్ చేయాలన్నారు.

# “స్వచ్ఛతా హి సేవా” కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి

### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### - ఈ నెల 17వ తేది నుంచి అక్టోబరు 2వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులతోను, మీకోసం సమావేశ మందిరం నందు పంచాయతీరాజ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, వైద్య శాఖ తదితర అధికారులతో విడివిడిగా సమావేశం అయ్యారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ప్రణాళిక చర్యలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడా నాగరాణి మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి సంవత్సరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం సెప్టెంబరు 17వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు “క్లీన్లైన్స్ ఈజ్ సర్వీస్” అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డిఎస్, డిఎల్పిఓలు, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. గత సంవత్సరం 2023లో “చెత్త లేని భారతదేశం” అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం 2024లో “స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత” పేరిట సెప్టెంబరు 17వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆయా శాఖల ద్వారా సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగం మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ చర్యలను ప్రతిఒక్కరు తప్పక పాటించాలని కోరారు. నగర ప్రజలు ప్రతి ఒక్కరూ.. పరిశుధ్యంపై అవగాహన పెంచుకుని.. మన ఇంటి లాగే.. మన పరిసరాలు, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. మన జిల్లాలో ఉన్న శానిటేషన్ వర్కర్స్ చెబుతాను సిద్ధం చేసి, వారి విధులను గౌరవిస్తూ అక్టోబర్ రెండో తేదీన వారికి అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. రెండు వేర్వేరు చెత్త సేకరణ బుట్టల ద్వారా ప్రతి ఇంటినుండి తడి చెత్త, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుండి సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నగరాన్ని మరింత స్వచ్ఛంగా తీర్చి దిద్ది రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ లు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, విద్యార్థులతో మానవహారాలు ఏర్పాటు, త్రీకె రన్ నిర్వహణ, ప్రతిజ్ఞ చేయించడం తదిత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చెత్త కుప్పలు ఎక్కడ కనిపించకూడదని, చెత్త నిర్వహణ కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో సెప్టెంబర్ 17 నుండి స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి ప్రజా ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 17 తారీఖున జాతీయ






నులిపురుగు నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డి వార్మింగ్ టాబ్లెట్లను అందించాలని సూచించారు. జిల్లాలో 3,67,000 మంది విద్యార్థులకు డి వార్మింగ్ టాబ్లెట్లను అందించే లక్ష్యంగా జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సహకారంతో వైద్య సిబ్బంది ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. చివరిగా స్వభావ్ స్వచ్ఛత–సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కూడిన సమాచారం గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జెడ్ పి. డిప్యూటీ సీఈవో ఎస్.నిర్మల జ్యోతి, డిపిఓ ఆర్.విక్టర్, డి ఎల్ డి ఓ డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ నాగేశ్వరరావు, జిల్లాకు శాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ గౌరీశ్వరరావు, డిఎంహెచ్వో డాక్టర్ డి మహేశ్వరరావు, ఐ సి డి ఎస్ పి డి బి.సుజాత రాణి, సోషల్ వెల్ఫేర్ అధికారి కె.శోభ రాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి పుష్ప రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి గణపతి, ఎల్ డి ఎం నాగేంద్రప్రసాద్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, వీధి శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా మెంటే :ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి పుట్టినరోజును పురస్కరించుకొని వారి స్వగృహం వద్ద భీమవరం నియోజకవర్గ ఎన్డీఏ కుటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదినోత్సవ వేడుక నిర్వహించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మార్కెట్ అన్నా క్యాంటీన్ వద్ద జరిగిన వేడుకలో భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కేక్ కట్ చేసి మాట్లాడుతూ ఎవరికి ఏకష్టం వచ్చినా తానున్నానంటూ కార్యకర్తలకు అండగా నిలబడే మొదటి వ్యక్తి మెంటే పార్థసారథి అని జన్మదినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గంటా త్రిమూర్తులు, అంగర వెంకటేశ్వరవులను అభినందించి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ యుక్త వయసు నుండి రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మెంటే పార్థసారథి అంచలు అంచలుగా రాష్ట్ర నాయకునిగా ఎదిగారని ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు, టిడిపి రాష్ట్ర అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయణమ్మ, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృధ్వీశంకర్, టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, గనిరెడ్డి త్రినాథ్, మెంటే గోపి, ఎద్దు యేసుపాదం, ఎండి నౌషాద్, మైలాబత్తుల ఐసాక్ బాబు, పామర్తి వెంకటరామయ్య, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, మద్దుల రాము, మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం, ఎండి షబీనా, గంధం రాధ, చెల్లబోయిన గోవింద్, నేదునూరి గంగాధర్ తిలక్, దొంగ వెంకటేశ్వరరావు, పాపోలు ఏడుకొండలు, షేక్ రబ్బాని, ఎండి ఫిరోజ్, ఎండి ఖలీల్, ఎండి షాపు, కోళ్ల సీతారాం, అంగర వెంకటేశ్వరరావు, కడలి వాసు, బొక్క శ్రీనివాస్, అనపర్తి కృష్ణప్రసాద్, తుమ్మిడి సుబ్బారావు, వజ్జిపర్తి గురుమూర్తి, మాచవరపు ప్రసాద్, కోరిపల్లి శ్రీనివాస్, చోడిశెట్టి నారాయణస్వామి, ఎన్డీఏ కూటమి గ్రామ, వార్డు అధ్యక్ష కార్యదర్శులు, టిడిపి అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయి

### -వాకర్స్ 201 జిల్లా గవర్నర్ గా ఎన్నికైన గోపిని సత్కరించిన మార్నింగ్ కాఫీ క్లబ్

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బోండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వడుపు గోపి వాకర్స్ 201 జిల్లా గవర్నర్ గా 2026 సం కు ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ వడుపు గోపి ఇచ్చిన ప్రతి బాధ్యతలను ఎంతో సక్రమంగా నిర్వర్తించి సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని,





వాకర్స్ అసోసియేషన్ కు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాయప్రోలు భగవాన్, కొత్తపల్లి శివరామరాజు, తోట బోగయ్య, కారుమూరి సత్యనారయణ, కొత్త శ్రీనివాస్, బోసురాజు, పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్




# నేను సీరియల్ డేటర్‌ని.. చాలామంది బోయ్ ఫ్రెండ్స్ ఉన్నారు: రెజీనా




ప్రవీణ్ సత్తారు రొటీన్ లవ్ స్టోరి సినిమాతో కథానాయికగా పరిచయమైన చెన్నై భామ రెజీనా కసాండ్రా.. ఆ తర్వాత టాలీవుడ్ కోలీవుడ్ లో చాలా చిత్రాల్లో నటించింది. కానీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో చాలా యాక్టివ్‌గా ఉన్న రెజీనా ఇటీవల పూర్తిగా స్లో అయ్యింది. గత ఐదు సంవత్సరాలుగా కేవలం నాలుగు తెలుగు చిత్రాలలో మాత్రమే కనిపించింది. ఎవరు, తలైవి, సాకిని డాకిని చిత్రాలతో పాటు ఆచార్యలో ఒక ప్రత్యేక పాటలో కనిపించింది. అయితే ఇప్పుడు ఉత్సవం సినిమాతో మళ్లీ తెలుగులోకి రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార ఇంటర్వ్యూలలో రెజీనా తన నిజ జీవిత సంబంధాల గురించి వెల్లడించింది. కపటత్వం అంటే ఏమిటో తెలియని అమ్మాయిగా రెజీనాకు పేరుంది. తన డేటింగుల విషయంలోను దాపరికం లేకుండా దానిని ప్రూవ్ చేసింది. రెజీనాను విలేకరులు వ్యక్తిగత జీవితం గురించి ప్రశ్నించగా.. తాను సీరియల్ డేటర్ అని వ్యాఖ్యానించింది. పలువురితో డేటింగులు చేసానని అంగీకరించింది. ప్రస్తుతానికి డేటింగ్ నుండి విరామం తీసుకున్నానని చెప్పింది. ఏం చేయాలో చెప్పడానికి ఇష్టపడని హైపర్-ఇండిపెండెంట్ మహిళగా తనను తాను అభివర్ణించుకుంది. రెజీనా తన మాజీ బాయ్‌ఫ్రెండ్‌లలో ఒకరి తల్లిదండ్రులు తన ఫిల్టర్ లెస్ మాటలకు ఆశ్చర్యపోయారని కూడా తెలిపింది. యువహీరో సందీప్ కిషన్‌తో తనకు ఉన్న స్నేహం గురించి ఈ సందర్భంగా ఓపెనైంది. మేమిద్దరం టామ్ అండ్ జెర్రీ టైప్. కేవలం మంచి స్నేహితులు మాత్రమే.. మేం ఎప్పుడూ డేటింగ్ చేయలేదు అని చెప్పింది.

# సంయుక్త.. నెంబర్ వన్ లైనప్




సౌత్ లో మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ అంటే మలయాళీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువగా వినిపిస్తూ ఉంటాయి. అక్కడి భామలు ఏ సినిమా చేసిన కచ్చితంగా అందులో తమదైన ముద్ర వేసుకుంటారు. తమ నటనతో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంటారు. ఈ మధ్యకాలంలో సౌత్ లో బాగా వినిపిస్తోన్న మలయాళీ బ్యూటీ పేరు సంయుక్త మీనన్. ఈ బ్యూటీ పాప్ కార్న్ అనే మలయాళీ చిత్రంతో హీరోయిన్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత వరుసగా మలయాళీలో సూపర్ హిట్స్ అందుకొని హైయెస్ట్ పెయిడ్ మలయాళీ హీరోయిన్ గా మారింది. భీమ్లా నాయక్ సినిమాతో సంయుక్త మీనన్ టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆ సినిమాలో కనిపించింది కొద్దిసేపే అయిన తన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. తరువాత బింబిసారాతో సూపర్ హిట్ అందుకుంది. విరూపాక్ష సినిమాలో హీరోయిన్ గా నటించిన సంయుక్త విభిన్నమైన పాత్రలో అందరిని మెస్మరైజ్ చేసింది. ఆమె పెర్ఫార్మెన్స్ కి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కళ్యాణ్ రామ్ డెవిల్ మూవీలో కూడా మంచి పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రలో సంయుక్త మీనన్ నటించింది. అయితే ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. అనంతరం తెలుగులో సంయుక్త పైన ఆడియన్స్ ఫోకస్ తగ్గింది. అయిన నటిగా సంయుక్త జోరు మాత్రం తగ్గలేదని ఆమె సినిమాల లైన్ అప్ చూస్తుంటే తెలుస్తోంది. నిఖిల్ స్వయంభు సినిమాలో సంయుక్త మెయిన్ హీరోయిన్ గా చేస్తోంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ని రీసెంట్ గా రిలీజ్ చేశారు. ఇందులో వారియర్ క్వీన్ తరహాలో ఆమె క్యారెక్టర్ ఉంది. అలాగే శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో మొదలైన సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. మూవీలో ఆమె క్లాసికల్ డాన్సర్ గా కనిపిస్తోంది. అలాగే బెల్లంకొండ సాయిశ్రీనివాస్ 12వ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా చేస్తోంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ని రీసెంట్ గా రిలీజ్ చేశారు. ఇలా తెలుగులో మూడు సినిమాలతో పాటు హిందీల మహారాగ్ని అనే చిత్రంలో సంయుక్త మీనన్ నటిస్తోంది. మోహన్ లాల్ హీరోగా జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మలయాళీ చిత్రం రామ్ లో కూడా సంయుక్త మీనన్ కీలక పాత్ర చేస్తోంది. తమిళంలో కూడా ఓ సినిమాలో సంయుక్త మీనన్ కన్ఫర్మ్ అయ్యిందంట. ఇలా ఓవరాల్ గా 6 సినిమాల వరకు ఈ బ్యూటీ చేతిలో ఉన్నాయి. ఇవన్నీ కూడా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమాలే కావడం విశేషం. ఈ లైన్ అప్ చూస్తుంటే నెక్స్ట్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరడానికి కావాల్సినంత స్కోప్ సంయుక్త మీనన్ కి ఉందనే మాట ఫిల్మ్ సర్కిల్ లో వినిపిస్తోంది.

# 44 అయినా నాకు మ్యాకప్ అవసరం లేదు!



బాలీవుడ్ లో కరీనా కపూర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సీనియర్ నాయికల్లో తనకంటూ ప్రత్యేకమై న గుర్తింపు ఉంది. తనదైన మార్క్ సినిమాలో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. నవతరం భామలు ఎంత మంది వచ్చినా? తనకు తానే పోటీ తప్ప...తనకెవ్వరూ పోటీ కాదు. కరీనా కపూర్ తర్వాత వచ్చిన దీపికా పదుకొణే, కత్రినా కైఫ్ లాంటి భామలు తన స్థానంలోకి చేరుకోవాలని ప్రయత్నించారు గానీ...కరీనా ఆ ఛాన్స్ ఇవ్వలేదు. ప్రియాంక చోప్రా హాలీవుడ్ కి వెళ్లిపోయిన తర్వాత కరీన మరింత మెరుగ్గా సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే కరీనాని సైతం పక్కకు నెట్టాలని నవతరం భామలు కొన్ని ప్రయత్నాలుచేసారు కానీ పనవ్వలేదు. ఇటీవల లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ అమ్మడు మోత మోగిస్తుంది. బాక్సాఫీస్ వద్ద తానో బ్రాండ్ నటిగా సత్తా చాటుతుంది. 44 ఏళ్ల వయసులోనూ కరీనా అంతే 30 ఏళ్ల భామలాగే హైలైట్ అవుతుంది. తాజాగా ఈ విషయం గురించి ఓపెన్ అయింది. సినిమాల్లో యవ్వనంగా కనిపించాలని నేనెప్పుడు అనుకోను. తొలి నుంచి అంకిత భావంతో పనిచేయడం అలవాటు. ఇప్పుడు అదే అనుసరిస్తున్నా. నన్ను నేను నిరంతరం జాగ్రత్తగా, ఫిట్ గా ఉండేలా చూసుకుంటా. వయసు అనేది అందంలో ఓ భాగం మాత్రమే. వయసు ను స్వీకరిచడం, ప్రేమించడం ఓ బాధ్యత లాంటింది. ఇప్పుడు నా యవసు 44. అయినా నాకు ఎలాంటి మ్యాకప్ అసవరం లేదు. నా యవసును ప్రతిబింబించే పాత్రలను పోషించాలనుకుంటున్నా.

# సిద్ధార్థ్- అదితి పెళ్లి తేదీ ప్రకటించే వేళ



ప్రేమ జంట ఒకటయ్యేవేళ ఇది. తొందర్లోనే ఉంది ముహూర్తం. పెళ్లికి భాజాలు మోగేందుకు ఇంకెంతో సమయం లేదు. ఒక మంచి డేట్ ఫిక్స్ చేసి ప్రకటించేందుకు అంతా సిద్ధమైందని సమాచారం. ఇంతకీ ఇది ఏ జంట గురించి అంటే... ఇంకెవరై ఉంటారు! కచ్చితంగా సిద్ధార్థ్ - అదితి రావు హైదరీ గురించిన సమాచారమే ఇది. ఇటీవల ప్రఖ్యాత యాపిల్ బ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లకు హాజరవుతూ అమెరికాలో తమ సమయాన్ని ఆస్వాధిస్తోంది ఈ జంట. అభిమానులు ఈ అందమైన జోడీ పెళ్లి తేదీ ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, సస్పెన్స్ కి తెర దించే సమయం ఆసన్నమైంది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in